
తీరనున్న క్లస్టర్ కష్టాలు..!



కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి మంచి రోజులు వచ్చాయి. వైసీపీ హయాంలో బిల్లులు పెండింగ్ పెట్టడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధిపై దృష్టి సారించారు. రూ.20 కోట్లు మంజూరు చేస్తూ ఉన్నత విద్యా శాఖ సెక్రెటరీ కోన శశిధర్ జీవో ఆర్‌టీ నెంబరు.27 జారీ చేశారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఆగిపోయిన పనులకు మోక్షం లభించే అవకాశం ఉంది. అదే క్రమంలో గతంలో ఓ మంత్రి అండతో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



కర్నూలు నగర శివారులో జగన్నాథగట్టుపై అసంపూర్తిగా క్లస్టర్ యూనివర్సిటీ భవనం



- వైసీపీ హయాంలో బిల్లుల పెండింగ్
- అసంపూర్తిగా పనులు
- నాడు ఓ మంత్రి అండతో ఇష్టారాజ్యం
- రూ.20 కోట్లు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం

కర్నూలు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్‌డీ) రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (రూసా) పథకం కింద కర్నూలుకు క్లస్టర్ యూనివర్సిటీ మంజూరు చేసింది. రాష్ట్ర విభజన తరువాత ఆనాటి సీఎం చంద్రబాబు విన్నపం మేరకు 2015 డిసెంబరు 1న న్యూఢిల్లీలో జరిగిన 'ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు' సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు నగరం ఉన్న సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కేవీఆర్ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మెన్స్ డిగ్రీ కళాశాలను ఈ క్లస్టర్ విశ్వవిద్యాలయం పరిధిలోకి తీసుకొచ్చారు. రూసా నిధులు రూ.55 కోట్లతో ఆయా డిగ్రీ కళాశాలల నూతన భవనాలకు 2016-17లో నాటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 'ఏపీ క్లస్టర్ యూనివర్సిటీ యాక్ట్-2020' తీసుకు వచ్చింది. ప్రస్తుతం మూడు డిగ్రీ కళాశాలల్లో మూడేళ్ల యూజీ (డిగ్రీ)లో వివిధ కోర్సుల్లో 2,796 మంది, రెండేళ్ల పోస్టు గ్రాడ్యుయేట్ (పీజీ)లో 93 మంది విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది 238 మంది పని చేస్తున్నారు. డిగ్రీ కళాశాలల నూతన భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయి.

పెండింగ్ బిల్లులు రూ.20 కోట్లు మంజూరు

జగన్నాథగట్టుపై ట్రిపుల్ ఐటీ డీఎం కాలేజీ పక్కనే 50.5 ఎకరాల్లో క్లస్టర్ యూనివర్సిటీ శాశ్వత భవనాలు రూ.139 కోట్లతో చేపట్టారు. అకడమిక్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, బాలుర, బాలికల వసతి గృహాలే (హాస్టల్), జనరల్ ఫెసిలిటీస్ భవనం (లైబ్రరీ, ల్యాబ్, రీసెర్చ్ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఇంకూబేషన్ సెంటర్) వంటి నిర్మాణాలు ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ల పర్యవేక్షణలో చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన దక్కన్ కన్‌స్ట్రక్షన్ నిర్మాణ సంస్థ కాంట్రాక్ట్ దక్కించుకొని స్కిల్ డెవలప్‌మెంట్ ఫండ్ దాదాపు రూ.67 కోట్లు ఖర్చు చేశారు. దాదాపు రూ.20 కోట్లకు పైగా బిల్లులు పెండింగులో పెట్టడంతో.. ఈ పనులు చేయలేమంటూ కాంట్రాక్ట్ సంస్థ ఎక్కడి పనులు అక్కడే ఆపేసింది. క్లస్టర్ యూనివర్సిటీ కష్టాలను ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది. ఎట్టకేలకు టీడీపీ కూటమి ప్రభుత్వం స్పందించింది. పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు 2024-25 ఆర్థిక సంవత్సరం కింద రూ.20 కోట్లు మంజూరు చేసింది. అయితే వైసీపీ ప్రభుత్వం తరహాలోనే యూనివర్సిటీ రిజిస్ట్రార్ పేరిట కాకుండా ఏపీఈడబ్ల్యూఐడీసీ పేరిట నిధులు మంజూరు చేయడం విమర్శలకు తావిస్తోంది. పెండింగ్ బిల్లులు కాంట్రాక్ట్ సంస్థకు చెల్లించడంతో పాటు తక్షణమే పనులు మొదలు పెట్టి గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వైసీపీ హయాంలో ఇష్టారాజ్యం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిబంధనలు తుంగలో కలిపేశారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం యూనివర్సిటీకి ఇచ్చే నిధులను ఆ వర్సిటీ రిజిస్ట్రార్ ఖాతా (అకౌంట్)లో జమ చేస్తారు. కాంట్రాక్ట్ సంస్థ చేసిన పనులను పర్యవేక్షించే ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్లు ఎం-బుక్ రికార్డు చేస్తే.. రిజిస్ట్రార్ పరిశీలించి అప్రూవల్ ఇవ్వడమే కాకుండా సీఎఫ్ఎంఎస్ పోర్టల్లో మ్యాపింగ్ చేసి అప్‌లోడ్ చేస్తారు. ఆ తరువాతే కాంట్రాక్టర్ ఖాతాకు బిల్లు అమౌంట్ జమ అవుతుందని యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా వైసీపీ హయాంలో ఉన్నత విద్యాశాఖ కీలక అధికారుల సలహాతో ఆర్థిక శాఖ కార్యాయలంలోనే మ్యాపింగ్ చేసి ఏపీఈడబ్ల్యూఐడీసీకు నిధులు మంజూరు చేస్తే.. అక్కడి నుంచి కాంట్రాక్ట్ సంస్థ ఖాతాకు దాదాపు రూ.36 కోట్లు జమ చేసినట్లు పేర్కొంటున్నారు. నాటి వైసీపీ ప్రభుత్వంలో చక్రం తిప్పిన ఓ మంత్రి అండతో ఇష్టారాజ్యంగా బిల్లుల చెల్లింపులు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అప్పుడే గవర్నర్, సీఎంవో, ఆర్థిక ప్రిన్సిపల్ సెక్రెటరీలకు ఫిర్యాదు చేశారు. నాటి మంత్రి అండతో తొక్కిపెట్టారు. దీనిపై సమగ్ర విచారణ చేస్తే భారీ కుంభకోణం వెలుగులోకి విద్యార్థి సంఘాల నేతలు అంటున్నారు. అదే క్రమంలో అప్పట్లో ఏపీఈడబ్ల్యూఐడీసీ పేరుతో కేటాయించిన 50.5 ఎకరాల స్థలాన్ని క్లస్టర్ యూనివర్సిటీ పేరుతో మార్చాలని, నిధులు నేరుగా వర్సిటీ రిజిస్ట్రార్ ఖాతాకు జమ చేయాలని పలువురు కోరుతున్నారు.

యువకుడి వైద్యానికి మంత్రి లోకేశ్ భరోసా

సోషల్ మీడియాలో పోస్టుకు స్పందన

Lokesh Nara
@naralokesh

Noted. My team will reach out shortly and extend every possible help.
@OfficeofNL

SV Prasad @prasad966842 · 1d
@naralokesh sir కర్నూలుకు చెందిన నవాస్ ఖాన్ కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతున్నారు. అత్యవసర వైద్యానికి మొత్తం రూ.13 లక్షల పైగా ఖర్చు వస్తుందని వైద్యులు చెపుతున్నారు. పేద కుటుంబానికి చెందిన వారిని దయచేసి మీరు ఆదుకోవాలని కోరుతున్నాము. ప్లీజ్ అన్న ...

సోషల్ మీడియాలో పోస్టుకు స్పందించిన మంత్రి నారా లోకేశ్

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): యువకుడి వైద్యానికి మంత్రి నారా లోకేశ్ భరోసా కల్పించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ఎక్స్' ద్వారా టీడీపీ నాయకులు, కార్యకర్తలు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి స్పందిస్తూ ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వివరాలివీ.. కర్నూలు నగరంలోని గడ్డ స్ట్రీట్‌కు చెందిన పి.నవాస్ ఖాన్ కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. వైద్యం కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిని సంప్రదించగా అతడి కిడ్నీ పాడైపోయిందని వైద్యులు నిర్ధారించారు. దీంతో యువడికి తన కిడ్నీ ఇవ్వడానికి తండ్రి సిద్ధమయ్యారు. అయితే ఈ చికిత్సకు రూ.13 లక్షలు, అనంతరం ఆరు నెలల పాటు ఇంజెక్షన్లు, మందులు, తదితర వాటికి మరో రూ.12 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో కాలనీకి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఎక్స్(ట్విట్టర్) ద్వారా కాలనీకి చెందిన ఓ టీడీపీ కార్యకర్త అకౌంట్ నుంచి శనివారం మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆదివారం మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం తరఫున సాధ్యమైనంత వరకు సాయం చేస్తామని భరోసా ఇచ్చారు. లోకేశ్ కార్యాలయం నుంచి ఆదివారం నవాస్ ఖాన్‌కు ఫోన్ చేశారు. ప్రభుత్వం నుంచి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఆర్థిక సహకారం అందిస్తుందని, వివరాలను పంపాలని కోరారు. దీంతో మంత్రి లోకేశ్‌కు నవాస్ ఖాన్ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

కేఆర్ఎంబీని కర్నూలులో ఏర్పాటు చేయాలి
మాజీ మంత్రి వడ్డె శోభనాద్రీశ్వరరావు 7

మహిళా చైతన్యానికి నరసం
పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

ముగిసిన కేఎంసీ వార్షిక సమావేశం

హాజరైన పూర్వ విద్యార్థులు



గురువులతో పూర్వ విద్యార్థులు

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులు పాటు నిర్వహించిన కర్నూలు మెడికల్ కాలేజీలో పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం ఆదివారం ముగిసింది. దాదాపు 800 మంది వైద్యులు అమెరికా, ఇతర దేశాల నుంచి హాజరయ్యారు. మొదటి రోజున కేఎంసీలో చదువుకున్న రాజకీయ రంగాల్లో స్థిరపడిన వైద్యులు పాల్గొనగా, రెండో రోజు వైద్య విజ్ఞాన సదస్సులో 20 నుంచి 25 సూపర్ స్పెషాలిటీ అంశాలపై ఉపన్యసించారు. ప్రముఖ వైద్య నిపుణులు డా.మల్లికార్జున, డా. గోఖలే, డా. సదాశివరెడ్డి, డా. గణేష్, డా. సంపత్, డా .ప్రసాద్‌బాబు, డా. చందనారెడ్డి, ప్రొస్టేట్ క్యాన్సర్, హార్ట్ సర్జరీ, రోబెటిక్ సర్జరీ, ఫిట్స్, రక్తహీనత అంశాలపై సదస్సులో వివరించారు. అనంతరం సాయంత్రం కర్నూలు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం సర్వసభ్య నిర్మాణాన్ని చేపట్టాలని తీర్మానం చేశారు. అనంతరం గురువులు డా.డీవీ సుబ్బారెడ్డి, డా. రాఘవరెడ్డి, డా. రామిరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.కుమారస్వామి రెడ్డి, సెక్రటరీ డా.బాలమద్దయ్య, కోశాధికారి డా. మహేశ్వర రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. కేజీ గోవిందరెడ్డి పాల్గొన్నారు.

గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం

- మౌలిక వసతుల కల్పనే లక్ష్యం
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్
- రూ.2.42 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. నగరంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. ఆదివారం 5 వార్డుల్లో రూ.2.42 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి, నగర పాలక కమిషనర్ ఎస్. రవీంద్రబాబుతో కలిసి శంకుస్థాపనలు చేశారు. 50వ వార్డు కొత్తపేటలో ముస్లిం శ్మశాన వాటికలో రూ.20 లక్షలతో వసతుల కల్పన, 2వ వార్డు హజీరా కాలేజీ నుండి వాసవి కాలేజీ వరకు రూ.35 లక్షలతో మురుగు కాలువ నిర్మాణం, 12వ వార్డులో డబారా కాలనీ, కేవీఆర్ గార్డెన్ ప్రాంతాల్లో రూ.62.4 లక్షలతో మురుగు కాలువలు, 24వ వార్డు లక్ష్మీనగర్‌లో రూ.75 లక్షలతో మురుగు కాలువలు, 23వ వార్డు శ్రీరామ్‌నగర్‌లోని పలు కాలనీల్లో రూ.50 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు తీసుకువచ్చిన సమస్యలన్నిటినీ పరిష్కరించేందుకు ప్రయత్నిస్తా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులపై 85 శాతం వరకు గుంతలను పూడ్చారని, త్వరలో 2వ విడత పనులు జరుగుతాయని అన్నారు. మూడు నెలల్లో శంకుస్థాపన చేసిన పనులన్ని పూర్తి చేస్తామన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డులో కాలనీ వారీగా ప్రాధాన్యత క్రమంలో వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కురువ పరమేష్, అబ్దుల్ లతీఫ్, క్రాంతికుమార్, రమణమ్మ, ఎస్ఈ రాజశేఖర్, డీఈఈలు క్రిష్ణలత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి టీజీ భరత్

నేడు నగరంలో..

నగరంలో మరిన్ని కీలకమైన అభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన చేయనున్నారు. ఆయనతోపాటు ఎంపి బస్తిపాటి నాగరాజు, నగర మేయర్ బీవై. రామయ్య, ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ రవీంద్రబాబు పాల్గొంటారు.

రైతు బజార్లలో సబ్జి కూలర్లు

- కూరగాయలు పాడవకుండా ముందు జాగ్రత్తలు
- గుంటూరు, చిత్తూరులో పైలట్ ప్రాజెక్టుగా అమలు
- త్వరలోనే కర్నూలు జిల్లాలో



కర్నూలు అగ్రికల్చర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): రానున్న వేసవిలో కూరగాయలను విక్రయించాలంటే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నాణ్యత లేని కూరగాయలు కొనడానికి వినియోగదారులు ఇష్టపడరు. ఈ పరిస్థితులను ముందుగానే గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కూరగాయలు ఎక్కువ కాలం మన్నిక ఉండేలా సబ్జి కూలర్లు రైతుబజార్లలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గుంటూరు, చిత్తూరు జిల్లాలో రైతుబజార్ల వద్ద సబ్జి కూలర్లు ఏర్పాటు చేసి వచ్చే నెలల్లోనే రాష్ట్రంలో ఉన్న మిగతా రైతుబజార్లలో సబ్జి కూలర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు కర్నూలు మార్కెటింగ్ శాఖ ఏడీఎం నారాయణమూర్తి, నంద్యాల ఏడీఎం రెహిమాన్ సోమవారం తెలిపారు. పండ్లు, కూరగాయలు, పూలు, నిల్వ చేయడంతో పాటు అవి సహజంగా పక్వానికి రావడానికి ఈ సబ్జి కూలర్లు ఎంతగానో ఉపయోగపడుతాయని ఏడీఎం నారాయణమూర్తి తెలిపారు. పండ్లు, కూరగాయల్లో పోషక విలువలు ఎక్కువ కాలం మన్నికగా ఉండటానికి, త్వరగా పాడైపోయే టమోటా, దోస, క్యాప్సికం వంటి కూరగాయలు, ఆకుకూరలు 3 నుంచి 5 రోజులు నిల్వ చేయడానికి ఈ కూలర్లు ఉపయోగపడతాయని తెలిపారు. వెంటనే పాడవ్వని క్యారెట్, బీట్రూట్, ముల్లంగి వంటివి వారం పాటు నిల్వ చేసుకోవచ్చు అన్నారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు ఒక్కో సబ్జి కూలర్ విలువ రూ.27 లక్షలు ఉంటుంది. ఈ కూలర్లకు అయ్యే ఖర్చులో 50 శాతం ఉద్యానశాఖ సబ్సిడీ ఇస్తుందని మిగిలిన 50 శాతం స్టాల్స్ నిర్వాహకులైన స్వయం సహాయక బృందాల సభ్యులు, రైతు ఉత్పత్తిదారుల బృందాలు, రైతు సహకార సంఘాలు భరించాల్సి ఉంటుంది. ముంబై, ఐఐటీ నిపుణులు తయారు చేసిన ఈ సబ్జి కూలర్లలో మహారాష్ట్రలోని రుకార్డు టెక్నాలజీ సంస్థ 100, 50, 25 కిలోల సామర్థ్యంగల కూలర్లను వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తోంది. గుంటూరు చుట్టగుంట రైతుబజారులో 100 కిలోల సామర్థ్యం గల సబ్జి కూలర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అదే విధంగా చిత్తూరు, తిరుపతి జిల్లా రైతుబజార్లలో ప్రత్యేక పైలట్ ప్రాజెక్టు కింద 13 కూలర్లు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోని రైతుబజార్లలో వచ్చే నెలలోనే వీటిని ఏర్పాటు చేయబోతున్నట్లు ఏడీఎం నారాయణమూర్తి తెలిపారు.

శ్రీశైలంలో భక్తుల రద్దీ



శ్రీశైలం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మహాక్షేత్రానికి ఆదివారం వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ క్యూలైన్లు, ప్రధాన వీధులలో రద్దీ నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాలు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనార్థం తరలి వచ్చారు. వేకువజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, గంగమ్మకు దీపహారతులు సమర్పించారు. అలాగే వందల సంఖ్యలో భక్తులు దేవస్థానం కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. క్యూలైన్లలోని భక్తులకు దేవస్థానం అధికారులు నిరంతరం తాగునీరు, అల్పాహారం అందజేశారు. క్షేత్రంలోని నిత్యఅన్నదాన సత్రాలు అన్నదానం నిర్వహించాయి.



పోలీసుల కార్డన్ సెర్చ్

సరైన ధ్రువీకరణ పత్రాల్లేని 43 వాహనాలు సీజ్



కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): నేర నివారణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు అన్ని సబ్ డివిజన్లలో ఆది వారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. బేతంచెర్ల, కొలిమిగుండ్ల, శిరివెళ్ల, కోవెల కుంట్ల, బండిఆత్మకూరు, ముచ్చుమర్రి తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. క్యూఆర్టీ టీం సిబ్బంది, స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అను మానితులు, రౌడీషీటర్లు, నేరచరిత్రగలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాల్లేని సుమారు 43వాహనాలు, 27 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో పోలీస్ అధికారులు సమావేశాలు నిర్వహించి నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్డన్‌సర్చ్ ఆపరేషన్ నిరంతర ప్రక్రియ అని పోలీస్ అధికారులు తెలిపారు.

19న జిల్లా వ్యాప్తంగా నిరసన

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 19న జిల్లా వ్యాప్తంగా నిరసనలకు వామపక్షాలు పిలుపునిచ్చినట్లు సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు డి.గౌస్‌దేశాయ్, బి.గిడ్డయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్షాలు పిలుపునిచ్చాయన్నారు. అందులో భాగంగా 19న అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని వారు తెలిపారు.

ప్రశాంతంగా కొనసాగిన ఇంటర్ ప్రాక్టికల్స్

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 58 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం విద్యార్థులు 2796 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో 2729 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 67 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్‌స పరీక్షలకు 54 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం విద్యార్థులు 2178 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో 2152 మంది పరీక్షకు హాజరు కాగా, 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రాక్టికల్స్ పరీక్ష కేంద్రాలను ఆర్ఐవో కన్వీనర్ గురువయ్య శెట్టి, డీవీఈవో పరమేశ్వరరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జి.లాలెప్ప, డీఈసీ సభ్యులు నాగభూషణం రెడ్డి, పద్మావతి, స్క్వాడ్ బృందాల సభ్యులు పర్యవేక్షించారు.

పునర్జన్మపై నిత్యం పరిశోధనలు

ప్రముఖ మానసిక వైద్యుడు ఇండ్ల రామసుబ్బారెడ్డి



కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): పునర్జన్మ అంశం అనేది ఎప్పుడూ ఆసక్తికరమేనని, దీనిపై నిత్యం పరిశోధనలు జరుగుతున్నాయని విజయవాడకు చెందిన ప్రముఖ మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం నిర్వహించిన వైద్య విజ్ఞాన సదస్సుకు ఆయన హాజరైన పునర్జన్మ అన్ని అంశంపై మాట్లాడారు. పునర్జన్మ అనేది ఎప్పుడు అర్థం కాని సబ్జెక్టు అని అన్నారు. అన్ని మతాలు పునర్జన్మ ఉంటుందని నమ్ముతారని అన్నారు. పునర్జన్మలపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయని, ఎక్కడ సైంటిఫిక్‌గా రుజువు కాలేదని చెప్పారు. అయితే చాలా మంది మళ్లీ జన్మ ఉందని నమ్ముతారన్నారు. బౌద్ధమతంలో కూడా దలైమలై వంటి గురువు కూడా పునర్జన్మ ఉంటుందని చెప్పారని గుర్తు చేశారు. మరీ కొందరు మానసిక రుగ్మతలు కలిగితన వారు పునర్జన్మల గురించి మాట్లాడుతారన్నారు. పునర్జన్మపై ఎవరి అభిప్రాయం వారిదన్నారు.

బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

ఎర్రవల్లి, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఉన్న పదో బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ పవన్‌కుమార్ నాయుడు (36) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా, పగిడాల గ్రామానికి చెందిన పవన్‌కుమార్ నాయుడు (2013 బ్యాచ్, పీసీ నెంబర్ 1203) బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఇంట్లో కుటుంబ సభ్యులు హాల్‌లో ఉన్న సమయంలో, బెడ్‌రూమ్‌లోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గద్వాల ఎరియా అసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. ఆయన ఆత్మహత్య పట్ల బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, సిబ్బంది విచారం వ్యక్తం చేశారు.

దరఖాస్తుల వెల్లువ

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అర్బన్ హెల్త్ సెంటర్లలోని నాలుగు కేడర్ల పోస్టులకు దరఖాస్తులు వెలువెత్తాయి. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, డీఈవో, ఎల్‌జీఎస్ పోస్టులకు వాకిన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. పోస్టులకు భారీగా అభ్యర్థులు రావడంతో దరఖాస్తులను స్వీకరించారు. ఫార్మసిస్టు పోస్టులకు 331, ల్యాబ్ టెక్నీషియన్‌లకు 275, డీఈవోలకు 263, ఎల్‌జీఎస్‌లకు 395 దరఖాస్తులు వచ్చాయి.

ప్రైవేటు కార్యక్రమాలకు అనుమతి లేదు

ఆలూరు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ప్రైవేటు కార్యక్రమాలకు అనుమతి లేదని, ఇలా నిర్వహించుకోడానికి అనుమతి ఇచ్చిన హెచ్‌ఎంలపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. రాజకీయ, కుల, మతపరమైన కార్యక్రమాలతో పాటు వివాహాల నిర్వహణకు అనుమతులు ఇవ్వవద్దని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు బేఖాతరు చేస్తే హెచ్‌ఎంలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిబంధనలు పాటించాలి



ప్రభుత్వ ఉత్తర్వులను జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు అమలు చేయాలి. ప్రభుత్వ తాజా ఉత్తర్వుల మేరకు పాఠశాలల ఆవరణల్లో కుల, మత, రాజకీయ, తదితర సమావేశాలు, సదస్సులు నిర్వహించకూడదు. ప్రధానోపాధ్యాయులు అలాంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకూడదు. నిబంధనలు అతిక్రమించడానికి వీల్లేదు

- శ్యామ్యూల్ పాల్, డీఈవో

ముగిసిన సీమ స్థాయి టెన్నిస్ పోటీలు

నంద్యాల హాస్పిటల్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): నంద్యాలలోని రామకృష్ణా పీజీ కళాశాల మైదానంలో క్రీడా భారతి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న సీమస్థాయి టెన్నిస్ పోటీలు ఆదివారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి డాక్టర్ రామకృష్ణారెడ్డి, హేమంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమ తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెన్నిస్ క్రీడా అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. క్రీడాభారతి తరఫున అన్ని క్రీడ ల అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ పోటీల్లో అనంతపురం, ప్రకా శం, కర్నూలు, నంద్యాల జిల్లాల జట్లు పాల్గొన్నాయి. విజేతలకు నగ దు బహుమతితో పాటు కప్పులను అందజేశారు. వైద్యులు విష్ణు వర్ధన్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పాండురంగా రావు, గోవర్ధన్ రెడ్డి, క్రీడాభారతి కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

మహానంది, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మహానంది గ్రామానికి చెందిన సుధీర్ అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ కలహాల వల్ల ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం నంద్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు

కేఆర్‌ఎంబీని కర్నూలులో ఏర్పాటు చేయాలి

మాజీ మంత్రి వడ్డె శోభనాద్రీశ్వరరావు



మాట్లాడుతున్న శోభనాద్రీశ్వరరావు

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి వడ్డె శోభనాద్రీశ్వరరావు కోరారు. ఆదివారం కర్నూలు విచ్చేసిన ఆయన ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలులో బోర్డు ఏర్పాటు వల్ల శ్రీశైలం, నాగార్జునసాగర్ నదీ జలాల వాటా పంపకాలు, వాటి నిర్వహణ సులభతరం అవుతుందని అన్నారు. దీని వల్ల తెలంగాణలోని మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో తుంగభద్ర, కృష్ణా నదులు ఉన్నా.. పశ్చిమ ప్రాంతాన ఇప్పటికీ తాగు, సాగునీటికి ఇబ్బందులు పడటం బాధాకరమన్నారు. గుండ్రేవుల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, ఇరు రాష్ట్రాలకు మేలు జరిగే ఈ అంశంపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం రిజర్వాయర్ నుంచి పెద్ద ఎత్తున నీటిని విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తున్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోయిందని వడ్డే శోభనాదీశ్వరరావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో దాదాపు రెండున్నర లక్షల ఇళ్ల నిర్మాణం చేపడితే నిధులలేమితో వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయక తాళాలు వేశారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్ ఆ ఇళ్లకు నీలి రంగు వేసి ప్రచారం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నా, అవి కాంట్రాక్టలకు కామధేనువుల మారాయే తప్ప, ప్రజలకు ఉపయోగపడటం లేదని విమర్శించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయటం స్వాగతించదగ్గ విషయమని, కానీ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా ఇంత వరకు భవన నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించకపోవటం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిని ప్రపంచంలోనే ఐదు పేరెన్నికగన్న నగరాల్లో ఒకటిగా నిలపాలని అనుకుంటున్నారని, దానికంటే రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆచరణ సాధ్యం కాని హామీలు, అవసరం లేని పనులను పక్కనపెట్టి సామాన్య ప్రజలకు ఉపయుక్తమైన పనులపై దృష్టి సారించి రాష్ట్రాన్ని హితవు పలికారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగు గంగ, హంద్రీనీవా, వెలిగొండ, వేదవతి రిజర్వాయర్లను పూర్తి చేయాలని డిమాండు చేశారు. గోదావరి, బానకచర్ల నీటి మళ్లింపు ఇప్పట్లో సాధ్యమయ్యే పనికాదని, కాబట్టి చిన్న ప్రాజెక్టులకు నిధులను కేటాయించి పూర్తి చేయాలన్నారు. కేఆర్‌ఎంబీని కర్నూలులో ఏర్పాటు చేయకపోతే.. ఈ సమస్య టీడీపీకి ఉరితాడు అవుతుందని హెచ్చరించారు. సమావేశంలో రైతు సంఘం ప్రతినిధులు రామకృష్ణ, రామచంద్రయ్య, జగన్నాథం, అనంతరపురం జలసాధన సమితి అధ్యక్షుడు రామ్‌కుమార్, రాయలసీమ విద్యావంతుల వేదిక కో కన్వీనర్ విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళా చైతన్యానికి 'నరసం'

- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి
- నగరంలో ఘనంగా నరసం సప్తమ రాష్ట్ర సదస్సు
- ప్రముఖుల చేతుల మీదుగా పుస్తకా ఆవిష్కరణ



పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డిని సత్కరిస్తున్న నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ప్రతినిధులు

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): మహిళా చైతన్యానికి నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) చేస్తున్న కృషి అభినందనీయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో నరసం సప్తమ వార్షికోత్సవ రాష్ట్ర సదస్సులో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ సాహిత్యం ద్వారా విజ్ఞానం వికసిస్తుందని, మహిళలు తమ భావాలను పంచుకునేందుకు నరసం ఒక మంచి వేదికగా నిలుస్తోందని చెప్పారు. మరో అతిథి క్లస్టర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య డీవీఆర్ సాయిగోపాల్ మాట్లాడుతూ నరసం చేపడుతున్న కార్యక్రమాలకు తమ వర్సిటీ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువతలో సాహిత్యాభిలాషను పెంపొందించేలా యూనివర్శిటీలు, కాలేజీలలో నరసం కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం కార్యదర్శి, డాక్టర్ జీవీ పూర్ణచంద్ మాట్లాడుతూ సాహిత్య రంగంలో మహిళల పాత్ర మహోన్నతంగా నిలబెట్టడానికి నరసం పని చేస్తోందని అన్నారు. తెలుగు భాషా వికాస ఉద్యమం సంస్థ రాష్ట్ర కార్యదర్శి జేఎస్ఆర్‌కే శర్మ మాట్లాడుతూ మాతృభాషకు దూరమైపోతున్న నేటి తరానికి విలువలు నేర్పించడంలో నరసం ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని కోరారు. గాడిచర్ల ఫౌండేషన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కేసీ కల్కూర మాట్లాడుతూ గత చరిత్రలను నేటి తరాలకు అందించాల్సిన బాధ్యత రచయిత్రులపై ఉందని చెప్పారు. కథా రచయిత ఇనాయతుల్లా మాట్లాడుతూ అవిద్య, పేదరికంతో అనేక మంది మహిళలు నేడు తీవ్ర వ్యథలు అనుభవిస్తున్నారని అన్నారు. నరసం జిల్లా అధ్యక్షురాలు కేవీ సుబ్బలక్ష్మమ్మ అధ్యక్షత వహించిన ఈ సదస్సులో నరసం జిల్లా కార్యదర్శి డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, కరివేన బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం కార్యదర్శి హెచ్‌కే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల ఆవిష్కరణ

ఈ సభలో ప్రముఖ రచయిత్రి ఆరేపల్లి వరలక్ష్మమ్మ రాసిన బొమ్మతో బాలలు, శివలీలలు, బొమ్మతో ముచ్చట్లు, నరసం మహిళా ప్రతినిధులు 31 మంది రాసిన నరసం కర్నూలు కథల సంకలనం ఆవిష్కరించారు. అలాగే సమకాలీన సమస్యలు - రచయిత్రుల కర్తవ్యం అనే అంశంపై చర్చా గోష్టి నిర్వహించారు. కవి సమ్మేళనం నిర్వహించారు.

నరసం రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ అనేక మహోన్నత ఆశయాలతో తమ సంస్థ పని చేస్తోందని అన్నారు. మహిళాభ్యుదయం దిశగా నరసం ప్రయాణం సాగుతుందని రాష్ట్ర కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ అన్నారు. విద్య లేకపోవడం వల్లే అనేక అనర్థాలు జరుగుతున్నాయని ప్రముఖ రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరి అన్నారు.

శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం



దాతకు ప్రసాదం అందజేస్తున్న పర్యవేక్షకుడు రవి

శ్రీశైలం, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆదివారం పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన యం. అనితచార్యులు అనే భక్తుడు రూ. 1,00,116 విరాళాన్ని పర్యవేక్షకుడు జి. రవికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

వివాదాస్పదంగా ప్రసాదాల కేంద్రం



ప్రసాదాల కౌంటర్

మహానంది, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి):.మహానంది దేవస్థానంలో భక్తులకు ప్రసాదాలు విక్రయించే కౌంటర్‌లో ఆలయ సిబ్బంది కాకుండా మరో వ్యక్తి విధులు నిర్వహించడం వివాదాస్పదంగా మారింది. ఈ వ్యక్తి గత కొన్ని రోజులుగా లడ్డు ప్రసాదాలు విక్రయిస్తున్నాడు. మహానంది దేవస్థానానికి ఆరు నెలల క్రితం శ్రీశైలం నుండి జూనియర్ అసిస్టెంట్ అనూరాధ బదిలీపై వచ్చారు. ఆమెకు ప్రసాదాల కౌంటర్ వద్ద ఉదయం వేళల్లో విధులు నిర్వహించేలా మహానంది దేవస్థానం అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఆమె తన కుమారుడ్ని కూడ తన విధుల్లో భాగం చేసింది. దీన్ని ఆలయ అధికారులు పట్టించుకోక పోవడం మహానందిలో వివాదాస్పదంగా మారింది. కౌంటర్‌లో ఉద్యోగి అనూరాధ కొడుకు భక్తులకు చిల్లర ఇవ్వకపోగా దురుసుగా ప్రవర్తించడం చర్చనీయాంశమైంది. దీన్ని ఆలయ అధికారులు పట్టించుకోకపోవడంపట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

'ఎస్టీ పునరుద్ధరణకు కృషి'



మాట్లాడుతున్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి

కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): వాల్మీకుల ఎస్టీ పునరద్ధరణకు కృషి చేస్తామని ఆ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతిధులు అన్నారు. వాల్మీకి న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం, వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధుల సన్మాన సభను ఆదివారం ఏపీ వాల్మీకి అడ్వకేట్స్ అసోసియేషన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహంచారు. కర్నూలు నగరంలోని సూరజ్ గ్రాండ్ హోటల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వాల్మీకి ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్సీ డా.మధుసూదన్, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారధి, టీడీపీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వాల్మీకి బోయలు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణ కోసం త్వరలో కార్యచరణ ప్రకటిస్తామన్నారు. గతంలో వాల్మీకులలో చైతన్యం తేవడం కోసం సింహ గర్జనలు చేశామన్నారు. వాల్మీకి బోయ జేఏసీ చైర్మన్ డా.భవానీప్రసాద్, కర్నూలు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నాగభూషణం, శంకర్, భాస్కర్‌నాయుడు, వీరేష్, ఆనంద్, మద్దిలేటి స్వాములు, ఎస్.రాజేష్, బి.వెంకటేశ్వర్లు, భరత్ రవి, పద్మావతి, సంజమ్మ, శిల్ప, శ్రీలత, వరలక్ష్మి, శశిరేఖ, పలు బార్ల న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రుద్ర కోటేశ్వరాలయంలో పారిశుధ్య పనులు



ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య పనులు చేస్తున్న సభ్యులు

ఆత్మకూరురూరల్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి) : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాలకు చెందిన మన ఊరు మన గుడి మన బాధ్యత టీం సభ్యులు ఆత్మకూరు మండలంలోని రుద్ర కోటేశ్వరాలయ పరిసరాలను ఆదివారం శుభ్రం చేశారు. నంద్యాల నుండి ఆ సంస్థకు చెందిన శివకుమార్‌రెడ్డి, రఘువీర్ వెంకటేష్ హరికృష్ణ ఆధ్వర్యంలో 110 మంది టీం సభ్యులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో 50 మంది మహిళలు ఉన్నారు. వీరు ఆలయ ప్రాంగణంలోని కోనేరును శుభ్రపరిచి నాలుగు ఎకరాల్లో ఉన్న గుడి ప్రాంగణాన్ని, ఆర్యవైశ్య సత్రాన్ని, అన్నదాన సత్రాన్ని శుభ్రపరిచారు. వీరికి ఆలయ కమిటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

అనాథగా నవజాత శిశువు

- వదిలి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు
- శిరివెళ్ల మండలం జీనేపల్లెలో ఘటన



శిశువును శిశుగృహ మేనేజర్‌కు అప్పగిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

శిరివెళ్ల, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి) : అమ్మ పొత్తిళ్లలో ఉండాల్సిన శిశువు ఇండ్ల మధ్య బహిరంగ ప్రదేశంలో గుక్కపెట్టి ఏడుస్తూ కనిపించింది. ఈ హృదయ విదారక ఘటన శిరివెళ్ల మండలం జీనేపల్లె గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కూలీలను పిలిచేందుకు ఆదివారం తెల్లవారుజామున వెళ్తుండగా ఎస్సీ కాలనీలో శిశువు ఏడుపు వినిపించింది. అటువైపు వెళ్లి చూడగా ముక్కుపచ్చలారని ఓ ఆడ శిశువు కనిపించింది. ఆయన స్థానికులను పిలవడంతో వారు వచ్చి చూశారు. మహిళలు శిశువును అక్కున చేర్చుకొని సపర్యలు చేశారు. సమాచారం తెలుసుకున్న అంగన్‌వాడీ సిబ్బంది కాలనీకి చేరుకుని శిశువును చికిత్స నిమిత్తం 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నంద్యాల శిశుగృహ మేనేజర్ మల్లేశ్వరికి వారు శిశువును అప్పగించారు. బిడ్డ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆమె తెలిపారు. ఈ ఘటనపై శిరివెళ్ల పోలీసులు, ఐసీడీఎస్ అధికారులు, వైద్య సిబ్బంది విచారణ జరుపుతున్నారు.

మద్యం మత్తులో తండ్రిని హత్య చేసిన కుమారుడు



నారాయణ (ఫైల్)

ఓర్వకల్లు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో కుమారుడు తండ్రిని హత్య చేసిన ఘటన కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని నన్నూరు గ్రామంలో ఆదివారం జరిగింది. వివరాలివీ.. నన్నూరు గ్రామం ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న తండ్రి నారాయణ (45), నవీన్ కుమార్ (20) ఇద్దరూ మద్యం మత్తులో గొడవపడ్డారు. ఈ క్రమంలో కొడుకు కర్ర, బండరాయితో తండ్రి తలపై మోదడంతో నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రైనీ డీఎస్పీ ఉషశ్రీ, కర్నూలు సీఐ చంద్రబాబు నాయుడు, ఎస్ఐ సుధీర్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నవీన్ కుమార్ పోలీసుల అదుపులో ఉన్నాడు. నారాయణకు భార్య రాములమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. హత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. భార్య రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): కుటుంబాన్ని పోషించలేని స్థితిలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన అత్యంత విషాదకర సంఘటన కొలిమిగుండ్ల మండలం చింతలాయపల్లె మజారా గ్రామమైన ఎస్.చెన్నంపల్లె గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలివీ.. గ్రామానికి చెందిన బోయ అంజి(39) ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో ఉరి వేసుకున్నారు. అంజి భార్య సుప్రియ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు.

ముగ్గురిపై కేసు నమోదు

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): భర్త, అత్తమామలు వేధింపులకు గురి చేస్తున్నారని కోవెలకుంట్ల పట్టణానికి చెందిన కె.రేష్మా ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ కృష్ణానాయక్ తెలిపారు. వివరాలివీ.. కోవెలకుంట్లకు చెందిన సద్దాంహుసేన్ కుమార్తె రేష్మాకు శిరివెళ్ళ మండలం ఎర్రగుంట్లకు చెందిన కట్టుబడి ఫక్రుద్దీన్ కుమారుడు సద్దాంహుసేన్‌తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ప్రస్తుతం ఆమె ఐదు నెలల గర్భిణి. తనను, పిల్లలను సరిగా పట్టించుకోలేదని ఆమె తెలిపింది. ఈ విషయంపై భర్తను ప్రశ్నించగా తనను నానాబూతులు తిట్టి కొట్టాడని శారీరకంగా మానసికంగా హింసిస్తున్నాడని తెలిపింది. అంతేకాకుండా అత్త కుర్షాద్, మామ ఫక్రుద్దీన్ కూడా వేధిస్తున్నారని తెలిపింది. తాను జరిగిన విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పి సుమారు 20రోజుల క్రితం కోవెలకంట్లల నివాసం ఉంటున్న తల్లిదండ్రుల వద్ద ఉంటున్నట్లు తెలిపారు. తన తల్లిదండ్రులు తన భర్త అత్తమామలతో మాట్లాడి తనను కాపురానికి పంపించాలని సర్ధిచెప్పాలని ప్రయత్నించగా అందుకు నిరాకరించారని తెలిపారు.

ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకుడు

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆశా కార్యకర్తల ముఖ్య సమావేశం ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా నాయకురాలు రమీజాబి అధ్యక్షతన నిర్వహించారు. మునెప్ప మాట్లాడుతూ కార్యకర్తలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలన్నారు. 8 గంటల పనివిధానం అమలు చేయాలన్నారు. ఆశాలకు రికార్డులు, నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. ఆశా కార్యకర్తల విధి నిర్వహణంలో మరణిస్తే రూ. 5 లక్షలు చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్సు ఉచితంగా కల్పించాలన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు రాధిక, నాగవేణి, అరుణ, అనిత, హైమావతి, సుజాత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ప్రీతిబాయి కేసుపై పవన్ కళ్యాణ్ స్పందించాలి

-కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్‌బాబు



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఆనంద్‌బాబు

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): సుగాలి ప్రీతిబాయి కేసుపై ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పందించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎండి.ఆనంద్‌బాబు అన్నారు. ఆదివారం డీవైఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అణగారిని వర్గాలపై జరిగిన అఘాయిత్యాలపై ఊగిపోయి ప్రసంగించిన పవన్‌కళ్యాణ్ ఏసీబీ వదిలేసిన కర్నూలు జిల్లా ప్రీతిబాయి కేసుకు సంబంధించి తక్షణమే స్పందించాలన్నారు. అధికారం రాకముందు దోషులకు శిక్ష పడే వరకు వదిలేది లేదని ఉపన్యాసాలు చేశారని గుర్తు చేశారు. అయితే ఏసీబీ తాను రాతపూర్వకంగా వనరులు లేని కారణంగా ప్రతిబాయి కేసును వదిలేస్తున్నట్లు హైకోర్టుకు సమర్పించిన లేఖ పత్రికల్లో రావడంతో దళిత,గిరిజన,విద్యార్థి,యువజన,ప్రజాసంఘాలన్ని తీవ్ర ఆవేదన చెందాయన్నారు. ఇప్పటికైనా పవన్‌కళ్యాణ్ స్పందించి ప్రతిబాయి కేసులో అసలైన ముద్దాయిలకు శిక్షపడేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.అబ్దుల్లా, రాఘవేంద్ర పాల్గొన్నారు.

నేడు నగర పాలక సంస్థలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): నగర పాలక కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో ఎక్కడైనా కాలనీల్లో స్థానిక సమస్యలు ఉంటే అర్జీ ఇవ్వాలని ఆయన కోరారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నగర పాలక కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దళిత నాయకుడి మృతి

ఓర్వకల్లు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలకొలను గ్రామానికి చెందిన మండల దళిత నాయకుడు నారాయణ (40) గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. నారాయణకు భార్య కృష్ణవేణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చదువుల సుజాతమ్మ నారాయణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

విలీన సభను జయప్రదం చేయండి

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): విజయవాడలో ఈ నెల 23న జరిగే విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. ఆదివారం గోకారి నగర్ కార్యాలయంలో విప్లవ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రెండు సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభలో ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై చర్చిస్తామన్నారు. ప్రజలు, ప్రజాసంఘాలు సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు రాము, నాగేశ్వరరావు, రాజు, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటనపై ఎంపీ దిగ్భ్రాంతి



కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటన పై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహాకుంభ మేళాకు వెళ్లేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవడంతో తొక్కిసలాట చోటు చేసుకొని 18 మంది మృతి చెందడం బాధాకరమని ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే

సి. బెళగల్ ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దస్తగిరి అధికారులకు సూచించారు. ఆదివారం సి.బెళగల్, కంబందహల్, చింతమానుపల్లె, తిమ్మనదొడ్డి, సంగాల, గుండ్రేవుల గ్రామాల్లో సీసీరోడ్లు, మురుగుకాలువలు, అంగన్‌వాడి కేంద్రాల మరమ్మతు పనులు పరిశీలించారు. మండలంలో తాగునీటి సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామీణ అభివృద్ధి పడకేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీసీరోడ్లు, రోడ్లు, తదితర అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఈరన్నగౌడు, మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్, మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, ధనుంజయుడు, బాలాజీ, వెంకటేశ్ ఉన్నారు.



పూతతో కళకళలాడుతున్న మామిడి

మామిడి పండేనా..?

- ఏడేళ్లుగా రైతులకు తీరని నష్టం
- అప్పుల్లో కౌలు రైతులు
- ఎండలకు రాలి పోతున్న పూత
- ఆందోళనలో మామిడి రైతులు



ఓర్వకల్లు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మామిడి గత ఏడేళ్లుగా రైతులు, కౌలు రైతులకు నష్టాలే మిగిల్చుతోంది. ప్రతి ఏడాది మామిడి పూతను చూసి కౌలు రైతులు ఎగబడి మామిడి చెట్లను లక్షల్లో కొనుగోలు చేస్తున్నారు. పంట చేతి కొచ్చే సమయంలో మామిడి కాయలు అకాల వర్షాలతో నేలపాలు కావడంతో రైతులు తీరనష్టాలు చవి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఈ ఏడాది మామిడి చెట్లకు పూత బాగా ఉండడంతో కౌలు రైతులు తమ తలరాతలు మారుతాయన్న ఉద్దేశంతో ఎగబడి మామిడి తోటలను కొనుగోలు చేస్తున్నారు. మండలంలోని పాలకొలను, ఉయ్యాలవాడ, చెన్నంచెట్టి పల్లె, కాల్వ, బ్రాహ్మణపల్లె, కాల్వబుగ్గ, నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలంలోని ఎంబాయి, రుద్రవరం, మండ్లవానిపల్లె తదితర గ్రామాల్లో దాదాపు 6వేల ఎకరాల్లో మామిడితోటలు ఉన్నాయి. అయితే.. ఈ ఏడాది దేవుడు కరుణిస్తాడనే నమ్మకంతో మామిడి తోటలను లక్షల్లో కొనుగోలు చేస్తున్నారు. ఈ ఏడాది నష్టాలు నుంచి బయటపడుతామనే ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారు.

● ఏటా నష్టాలే



గత ఏడేళ్లలో తీవ్రంగా నష్టపోయాం. నాకు ఏడెకరాల మామిడి తోట ఉంది. ప్రతి ఏటా రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఎప్పుడూ లేని విధంగా పూత పూస్తూ ఎండకు రాలిపోతుంది. అయితే.. చేతికొచ్చే సమయంలో మామిడి కాయ లు చేజారిపోతుంది.

- గోవిందు, రైతు, కాల్వబుగ్గ

● 2015 నుంచి కరువే



2015 నుంచి 2024 వరకు పంట చేతికొచ్చే సమయంలో గాలి వాన బీభత్సంతో తీవ్రంగా నష్టపోతున్నాం. ఈ ఏడాది కాపు బాగుంది. 8 ఎకరాల మామిడి తోటను కౌలు రైతులు కొనుగోలు చేశారు.

- నాగేశులు, రైతు, కొమరోలు

● ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించడం ఆనందదాయకం



గత కొన్నేళ్లుగా మామిడి తోటలను కౌలుకు తీసుకుంటున్నాం. అయితే.. కాయ చేతికొచ్చే సమయానికి ఎండకు పూత రాలిపోవడం, అకాల వర్షాలకు మామిడి కాయలు నేలపాలు కావడంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయాం. అయితే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మామిడి తోటలకు కూడా ఇన్సూరెన్స్ కల్పించడం ఆనందంగా ఉంది.

- రామాంజనేయులు, కౌలు రైతు, ఎంబాయి

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి



శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నగర తెలగ, కాపు, బలిజ సేవా సంఘం నాయకులు

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ దేవరాయల 555వ జయంతి వేడుకలను నగర తెలగ, కాపు, బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నగరంలోని గౌరీ గోపాల్ ఆసుపత్రి సమీపంలోని శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం వద్ద జరిగిన ఈ వేడుకలకు పలువురు బలిజ సంఘం నాయకులు హాజరై, శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. నగర కార్పొరేటర్లు రమణమ్మ, సాంబశివరావులు శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి గజమాల వేసి ఆయన సేవలను శ్లాఘించారు. బలిజ సంఘం సీనియర్ నేతలు ఆర్జా రామకృష్ణ, పత్తి ఓబులయ్య, డాక్టర్ కుళ్లాయప్ప, భాస్కర్‌బాబులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నగర బలిజ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల లక్ష్మన్న, రవికుమార్‌లు మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు తన పరిపాలన కాలంలో ప్రజా సంక్షేమానికి అనేక చెరువులు, కాలువలు తవ్వించి దక్షిణ భారత దేశాన్ని సస్యశ్యామలం చేశారని కొనియాడారు. కృష్ణ దేవరాయల జన్మదినాన్ని ఏటా ఫిబ్రవరి 16న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సంఘ సలహాదారుడు సోమశేఖర్ మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ సబ్సిడీ రుణాల యూనిట్ల సంఖ్యను పెంచాలని, కాపు భవన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, బలిజ వారికి నామినేటెడ్ పోస్టులలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అనంతరం ఇటీవల కర్నూలు జిల్లా పోక్సో కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన న్యాయవాది శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఈశ్వర్‌కుమార్, శైలేష్, స్వామిరెడ్డి, ఉలిందకొండ రమణ, రామిరెడ్డి, మోహన్, రామనాథ్, సహదేవుడు, ప్రభాకర్‌రెడ్డి, భూపతిరావు, పెద్దస్వామి, మహిళా ప్రతినిధులు సుజాత, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, భారతి, బ్రాహ్మణి, జానకమ్మ, హేమలత, మంజుల, కల్పన, రాధిక, లాస్యశ్రీ పాల్గొన్నారు.

గూడూరులో ట్రాఫిక్ ఇబ్బందులు

●ఇరుకు రోడ్లతో జనం అవస్థలు



గూడూరులో ఇరుకు రోడ్లతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

గూడూరు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): గూడూరు నగర పంచాయతీగా మార్పు చెందినప్పటికీ రహదారుల విస్తరణ జరగలేదు. ప్రధాన రహదారి ఇరుగ్గా ఉండటంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చిన ప్రతిసారి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ఇరుకు రోడ్ల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పట్టణంలో రహదారుల విస్తరణ కోసం సర్వే పనులు చేపట్టారు. అక్రమణకు గురైన ప్రాంతాలను గుర్తించి మార్కింగ్ వేశారు. అయినా రోడ్ల విస్తరణ చేపట్టకపోవడంతో జరగకపోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లను వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

'సూర్యఘర్'ను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జనార్దన్‌రెడ్డి

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి సూర్యఘర్ ఏర్పాటు ద్వారా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో పాటు ఉచిత విద్యుత్‌ను నిరంతరం పొందవచ్చని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కీర్తి సోలార్ పవర్ ఏజెన్సీస్ ఎండీ ఎస్. జనార్దన్‌రెడ్డి సూచించారు. ఆదివారం నగరంలోని రామలింగేశ్వర్ నగర్ పార్కు ఆవరణలో స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ ఈఈ శేషాద్రి, ఏఈ దినకర్, కీర్తి సోలార్ పవర్ ఏజెన్సీ బృం దం ప్రతినిధులు హాజరయ్యారు. ఎస్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం నేడు అన్ని వర్గాలకు ఉపయుక్తంగా నిలుస్తోందని తెలిపారు. ఈ పథకం కింద సోలార్ రూఫ్‌ను ఇంటిపై అమర్చుతారని, దీంతో నిరంతర విద్యుత్ సరఫరాకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. సూర్యఘర్ సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకునేవారికి కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందజేస్తోందని వివరించారు. ఇంటిపై సోలార్ ప్యానల్ నిర్మించుకోవడం వల్ల ఉచితంగా విద్యుత్ పొందవచ్చని, అ లాగే ఈ సోలార్ ప్యానల్ నిర్మాణానికి బ్యాంకు ద్వారా 7 శాతం వడ్డీతో రుణ సదుపాయాలు సులభ వాయిదా పద్ధతిలో కట్టడానికి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ సిబ్బంది, లైన్‌మెన్లు, వెంకటరమణ కాలనీ, రామలింగేశ్వరనగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటండి

● మంత్రి టీజీ భరత్



క్రీడాకారులతో మంత్రి టీజీ భరత్

కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): చెన్నైలో ఈ నెల 17 నుంచి 20 వరకు నిర్వహించే జాతీయ స్థాయి పారా స్పోర్ట్స్ పోటీల్లో ప్రతిభ చాటి ప్రథమ స్థానం సాధించాలని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఇటీవల మంగళగిరిలో నిర్వహించిన 6వ బెటాలియన్ క్రీడా మైదానంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలో జిల్లాకు 11 బంగారు, 8 సిల్వర్, 3 బ్రౌంజ్ మెడల్స్ సాధించారు. రాష్ట్ర విజేతలకు మంత్రి టీజీ భరత్ మెడల్స్ ప్రశంసాపత్రాలు అందజేశారు. జాతీయ స్థాయి పోటీలకు ఐదుగురు చెన్నైకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో స్టీఫెన్ హాకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లప్ప, రాష్ట్ర కార్యవర్గ సంఘం కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు కుమ్మరి మద్దిలేటి, సహాయ కార్యదర్శి మక్బూల్ బాషా, కోశాధికారి సురేష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఉపాధ్యాయుడు కృష్ణ, గణేష్, దినకర్, రేణు, మదన్ మోహన్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



ఫుడ్ ఫెస్టివల్‌లో వంటలతో మహిళలు

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏ.క్యాంపు కుడా కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఛారిటీ మహిళా ఫుడ్ ఫెస్టివల్ విజయవంతమైంది. ఫుడ్ ఫెస్టివల్‌కు వచ్చిన నిధులతో మహిళా దినోత్సవం రోజున జరిగే క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహణకు వినియోగిస్తున్నట్లు మానవతా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్‌ను ఏపీఎస్‌పీ బెటాలియన్ డీఎస్పీ మహబూబ్ బాషా, డీఎఫ్‌వో పల్లె శివశంకర్ రెడ్డి, కుడా ఈఈ సురేష్ ప్రారంభించారు. మహిళలందరూ స్వచ్ఛందంగా తమ ఇంటిలో వివిధ రకాల వంటకాలను తయారు చేసుకుని ఈ ఛారిటీ ఫుడ్ ఫెస్టివల్‌లో విక్రయించడం జరిగింది. ఈ సందర్భంగా మానవతా సేవాసంస్థ మహిళా విభాగం కన్వీనర్ యాని ప్రతాప్ మాట్లాడారు. ఫుడ్ ఫెస్టివల్‌లో రాగిముద్ద, మటన్ బిర్యానీ, మిల్లెట్ల సాంబర్, రైస్, పేనీలు, ఫిష్ ఫ్రై, మటన్ కట్లెట్, అవిసె, నువ్వుల లడ్డులు, మిల్క్ నన్నారీ, తదితర పదార్థాలను అమ్మకాలుగా నిర్వహించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఫుడ్ ఫెస్టివల్ 2.30 గంటలకే పూర్తిగా అయిపోవడంపై స్టాల్ నిర్వహించిన మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సొమ్మును మహిళల కోసం, క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ఉపయోగిస్తామన్నారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు దీప, అపర్ణ, చంద్రకళ, పద్మ, మంజుల, లక్ష్మి, రేష్మా, సరోజ, ఇఫత్ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం సామాజిక బాధ్యత



సమావేశంలో మాట్లాడుతున్న కడప డీఈవో

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): మానసిక ఆరోగ్యం సామాజిక బాధ్యతని కడప జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షంషుద్దీన్ అన్నారు. ఆదివారం కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో 21వ శాతాబ్ధంలో మానసిక సవాళ్లు, పరిష్కారాలు అనే అంశంపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అనేది తప్పనిసరిగా ఒక సామాజిక బాధ్యతగా చూడాల్సిన అంశమని పేర్కొన్నారు. సైకాలజీ విభాగం ఇన్‌చార్జ్ విజయలక్ష్మి సమాజంలో సైకాలజీ శాస్త్ర అవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో సైకాలజీ విభాగం అధ్యాపకులు స్రవంతి రెడ్డి, శేషాద్రి నాయుడు, రామక్రిష్ణ, మాధవరావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో బెల్టు గ్రేడింగ్ నైపుణ్యానికి నిదర్శనం



తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): తైక్వాండోలో క్రీడాకారులకు ఇస్తున్న బెల్ట్ గ్రేడింగ్‌లు వ్యక్తిగత నైపుణ్యానికి నిదర్శనమని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతిరావు వ్యాఖ్యానించారు. ఆదివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టుల ప్రారంభ కార్యక్రమంలో భూపతిరావు, జిల్లా ఒలంపిక్ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు కలిసి టెస్టును లాంఛనంగా ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి రెండు నుంచి మూడు శాతానికి పెంచిన స్పోర్ట్స్ కోటాను వినియోగించుకునేందుకు పోటీ పడాలని వారు కోరారు. సాధన చేస్తూ ప్రమోషన్ బెల్టులను సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, తైక్వాండో అకాడమి ప్రతినిధులు నందికొట్కూరు రాంబాబు, కర్నూలు రాంబాబు, షకీల్, పీఈటీల సంఘం ప్రతినిధి కొండేపోగు చిన్న సుంకన్న, డీఎస్ఏ కోచ్ మహేష్ పాల్గొన్నారు.

మంత్రాలయంలో పార్కింగ్‌కు కష్టాలు



ప్రధాన రహదారిపైనే వాహనాల పార్కింగ్

మంత్రాలయం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం సొంత వాహనాల్లో వచ్చిన భక్తులు పార్కింగ్ కోసం అష్టకష్టాలు పడుతున్నారు. గదులు తీసుకున్న లాడ్జీల వద్దే వాహనాలు పార్కింగ్ చేయాల్సి ఉండగా.. అక్కడ స్థలం లేక ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రధాన రహదారులు, పాఠశాల ఆవరణాలలో కార్లను పార్కింగ్ చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు లాడ్జీల యజమానులు అద్దెల రూపాల్లో నిలువుదోపిడీ చేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.400లకు వచ్చే రూము రద్దీ సమయాల్లో రూ.8వేల నుంచి ఆపైనే ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. మంత్రాలయంలో 120 ప్రైవేటు లాడ్జీలు ఉన్నా.. చాలా లాడ్జీల్లో పార్కింగ్‌కు స్థలమే లేదు. దీంతో జడ్పీ పాఠశాల, సంత మార్కెట్, తహసీల్దార్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండు ప్రాంగణం, నాగలదిన్నె, ఎమ్మిగనూరు, మాధవరం, రోడ్డులో ఇరువైపులా పార్కింగ్ చేస్తూ ఇతర వాహనాలకు అడ్డంకిగా మారుతున్నారు. రాఘవేంద్ర సర్కిల్ నుంచి గ్రామ పంచాయతీ వరకు హోటళ్లు, లాడ్జీలకు ఇరువైపులా ప్రధాన రహదారుల వెంట ఆపడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని భక్తులు, గ్రామస్థులు కోరుతున్నారు.

ముమ్మరంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

కర్నూలు క్రైం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): విజిబుల్ పోలిసింగ్‌లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం పోలీసులు నగరంలోని పలు కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేశారు. అనంతరం పోలీసులు వాహనదారులకు పలు సూచనలు చేశారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టులు వాడాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, డ్రింకింగ్ చేసి డ్రైవింగ్ చేయరాదన్నారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలో ఎక్కించుకుంటే చర్యలు తప్పవన్నారు. రహదారి భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

ఆలూరు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రతి సామాజికవర్గానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ అన్నారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ చివరి దశకు చేరిందన్నారు. సుప్రీం కోర్టులో చట్టబద్ధత కలిగితే, మాదిగలకు అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందన్నారు. సుధాకర్, బాలరాజు, ఉచ్చురంగా, మహేష్, కిషోర్, జిఎస్ నెట్టకంటయ్య, శేఖర్ పాల్గొనారు.

ఘనంగా కలశ ప్రతిష్ఠాపన

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివార్లలో కొండలో వెలసిన శాంత మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శాస్త్రోక్తంగా కలశపూజ, కళశ ప్రతిష్ఠాపన చేశారు. మాఘమాసం సందర్భంగా 15 రోజుల నుంచి హోమాలు, విశేష అభిషేకాలు, నర్మదా నదీ జలాలతో అభిషేకాలను చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో చేపట్టారు. 26వ మహాశివరాత్రి రోజు కుంభాభిషేకం నిర్వహి స్తామని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో బ్రహ్మ చారి నారాయణ చైతన్య, పురోహితులు రాజు శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎగ్గటి ప్రతాప్, కార్యదర్శి రఘునాథ్, కోశాధికారి కేజీ రమేష్, ఇల్లూరు శ్రీనివాసులు, రాయుడు, జగదీష్, సతీష్ పాల్గొన్నారు.


కలశాన్ని ప్రతిష్ఠిస్తున్న అర్చకులు

రైల్వే మంత్రి రాజీనామా చేయాలి

● కాంగ్రెస్ నాయకుల డిమాండ్


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆదోని టౌన్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): న్యూ ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటకు బాధ్యత వహిస్తూ రైల్వే మంత్రి రాజీనామ చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయినాథ్ డిమాండ్ చేశారు. ఈ ఘనటలో 18 మంది ప్రయాణికులు మరణించడం బాధాకరమని విచారం వ్యక్తం చేసారు. కుంభమేళాకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసినా తగిన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడంతోనే ఈ దారుణం జరిగిందన్నారు. మాజీ కౌన్సిలర్ దిలీప్ దోక, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతి రావు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌తో రైతులకు ఉపయోగం

తుగ్గలి, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): సొసైటీల్లో ఆన్‌లైన్ సేవలు రైతులకు ఉపయోగమని, మారెళ్ల సొసైటీ సీఈవో మనోహర్ నాయుడు అన్నారు. ఆదివారం పెండేకల్ ఆర్ఎస్‌లో రైతులతో మాట్లాడుతూ రుణాలు తీసుకున్న రైతులు, సకాలంలో చెల్లించాలన్నారు. ఎక్కువ సంవత్సరాలు రుణాలు చెల్లించకపోతే మొండి బకాయిలుగా నమోదుచేసి, నోటీసులు ఇస్తామన్నారు. వారిన ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. కనీసం వడ్డీ క్రమంగా చెల్లించాలని సూచించారు.

కురువలకు అండగా ఉంటాం


భూమి పూజ చేస్తున్న సర్పంచ్ బండారు సుహాసిని

మద్దికెర, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కురువలకు అండగా ఉంటామని సర్పంచ్ బండారు సుహాసిని, మాజీ జడ్పీటీసీ సభ్యుడు జమేదార్ రాజన్న యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక మెయిన్ బజారులో భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. కురువలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. పత్తికొండ మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ ఫక్కీరప్ప, సర్పంచ్ బురుజుల విజయుడు, పూజారులు బీరప్ప, మల్లికార్జున, ప్రసాద్, పులికొండ, వెంకటేశ్ పాల్గొన్నారు.

చెరువులను అభివృద్ధి చేయండి


ఆర్థిక మంత్రికి వినతిపత్రం ఇస్తున్న తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర కోరారు. శుక్రవారం అమరావతిలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులును కలిశారు. చెరువులను హంద్రీనీవా నీటితో నింపితే భూగర్భ జలాలు పెరిగి భూములు సాగులోకి వస్తాయన్నారు. అలాగే తాగునీటి సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలోనే సీఎం చంద్రబాబుతో చర్చించి నిధులు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్యచౌదరి, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

బాలల హక్కుల వేదిక కో కన్వీనర్‌గా శ్రీకాంత్ లాల్

మద్దికెర, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు శ్రీకాంత్ లాల్‌ను ఏపీ బాలల హక్కుల పరిరక్షణ వేదిక కోకన్వీనర్‌గా ఆదివారం ఎంపికయ్యారు. విజయవాడలో జాతీయ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. శ్రీకాంత్‌లాల్ మాట్లాడుతూ బాలల పక్షాన పోరాడతానని, ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి, వారి హక్కులకు భంగం కలగకుండా చూడాలన్నారు. జి.చంద్రహరి, కే.రామాంజనేయ ఆయనను అభినందించారు.



పడిపోయిన జొన్న ధర

● క్వింటం రూ.3 వేలే..
● ఆందోళన చెందుతున్న అన్నదాతలు


రైతులు కల్లంలోనే వదిలేసిన జొన్న కంకులు

మద్దికెర, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో రబీ సీజనలో 1000 ఎకరాల్లో జొన్న సాగు చేశారు. ఇందులో పచ్చజొన్న, తెల్లజొన్న రెండు రకాలు ఉన్నాయి. దిగుబడి బాగా వచ్చినా తీర పంట చేతికి వచ్చేసరికి ధర పాతాళానికి పడిపోయింది. దీంతో ఏమి చేయాలో అర్థంకాక రైతులు దిగాలు చెందుతున్నారు.

ఎకరాకు రూ.20వేల పెట్టుబడి

జొన్న సాగుకు రైతులు ఎకరాకు రూ.20వేల వరకు పెట్టుబడి పెట్టాడు. కాగా కౌలు రైతుకు పెట్టుబడి ఖర్చు మరింతతా అవుతుంది. అయితే ధరలు తగ్గిపోవడంతో రైతుకు నష్టం వస్తోంది.

పడిపోయిన ధర

జొన్నల ధరలు పడిపోయాయి. క్వింటానికి రూ.6 వేలు ధర వస్తే రైతుకు మేలు. ప్రస్తుతం క్వింటం రూ.3వేలకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో మార్కెట్ యార్డు లేకపోవడంతో విక్రయించడానికి దూర ప్రాంతాలకు వెళ్లలేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. వ్యాపారులు క్వింటానికి 3 నుంచి 4 కిలోల వరకు తరుగు తీస్తుండటంతో రైతులు నష్టపోతున్నారు.

తీవ్రంగా నష్టపోతున్న రైతులు

ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పించకపోవ డంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దూర ప్రాంతాలకు తరలించాలంటే రవాణా ఖర్చు తడిసి మోపెడవుతోందని రైతులు అంటున్నారు.

నష్టం వచ్చింది



మూడెకరాల్లో జొన్న చేశాను. 4 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అయితే ధర సగానికి పడిపోవడంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. మొన్నటివరకు రూ.6వేలు ఉన్న ధర నేడు రూ.3 వేలకు పడిపోయింది. - రామూ యాదవ్, పెరవలి

● ఈ విషయమై ఏవో రవిని వివరణ కోరగా జొన్నల కొనుగోలుకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాలేదని, వస్తే కొనుగోలు చేస్తామన్నారు.

సర్వేయర్ శిక్షణను వినియోగించుకోండి

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): అసిస్టెంట్ ల్యాండ్ సర్వేయర్ శిక్షణను వినియోగించుకోవాలని న్యాక్ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ బీజీ ఉలిగన్న ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఆర్ట్స్ కళాశాల రోడ్డు టీచర్స్ కాలనీలోని ఎంపీయూపీ పాఠశాలలో న్యాక్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందజేసి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పిస్తామన్నారు. ఇంటర్, ఐటీఐ, డిప్లొమా చదివిన 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్.రాజశేఖర్ సెల్ 9885851817 నంబర్లో సంప్రదించాలని కోరారు.

19న దేవర

ఆస్పరి, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి) : ముత్తుకూరు గ్రామంలో బంగారమ్మ, పెద్దమ్మ దేవర ఈనెల 18, 19న నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తోజాజప్ప తెలిపారు. ఈనెల 18 అర్ధరాత్రి దాటాక బలిదానం నిర్వహిస్తామని, పొలిమేర వెంబడి పూజలు నిర్వహిస్తామని తెలిపారు. 19న ఉదయం మొక్కుబడులు తీర్చుకుంటారని తెలిపారు.

అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

● ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ● తేరు బజార్ సీసీ రహదారి ప్రారంభం


రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు


షాదీఖానా కమిటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే

పత్తికొండ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే శ్యాంబాబు అన్నారు. పట్టణంలోని తేరుబజార్, ముస్లిం వీధులలో రూ.67లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆదివారం ప్రారంబించారు. రోడ్లు లేక దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తన దృష్టికి తేవడంతో నిధులు మంజూరుచేశామన్నారు. పత్తి కొండను రెవెన్యూ డివిజన్ స్థాయికి అభివృద్ధి చేస్తామని త్వరలో రహదారుల విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం యువకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేశారు. అనంతరం న్యాయవాది సురేష్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంబిచారు.

షాదీఖానా అభివృద్ధికి కృషి చేయండి

షాదీఖానా అబివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఎమ్మెల్యే శ్యాంబాబు సూచించారు. ఆదివారం నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకరారం చేశారు. టీడీపీ ప్రభుత్వం మైనార్టీల అబివృద్ధి కోసం పనిచేస్తుందని, టీడీపీ హయాంలోనే షాదీఖానాలు నిర్మించామన్నారు. చైర్మన్‌గా గుండు పక్రుద్దీన్, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముదీపిక, టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, రామానాయుడు, హోటల్‌శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, బత్తిని లోక్‌నాథ్, నరసింహ చౌదరి, కడవల సుధాకర్, పీఆర్ డీఈ శేషయ్య, ఏఈ వెంకటేష్, ఈవో నరసింహులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యాన్ని నివారించండి

ఆలూరు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక మద్యం ఆలూరుకు రాకుండా నివారించాలని ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్రను కోరినటు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ తెలిపారు. ఆదివారం గుంటూరు జిల్లా పత్తిపాడులో ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రికి ఆలూరు సమస్యలు వివరించినట్లు తెలిపారు.


మంత్రి కొల్లు రవీంద్రతో వీరభద్ర గౌడ్

యువకులకు పదవులు ఇవ్వండి


సీఎంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆలూరు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం కష్టపడిన యువకులకు నామినేట్ పదువుల ఇవ్వాలని టీడీపీ నాయకులు సీఎంను కోరారు. ఈమేరకు చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు కొమ్ము రాజు, గోనేహాల్ రమేష్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వెల్దుర్తి, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామళ్లకోట జడ్పీ ఉన్నత పాఠశాల 1977-1982 పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయురాలు సుశీలమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనాథ్, రాముడు, చిన్నయ్య, మియ్యాబాషా, రామస్వామి, లలిత, సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. శివపార్వతుల కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పత్తికొండ, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవంలో బాగంగా ఆదివారం శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవానికి మహిళలు కానుకలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్యాంబాబు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకుడు ఎల్లారెడ్డి ఎమ్మెల్యేను సన్మానించారు. సీఐ జయన్న సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేశారు.

విశిష్ట సంఖ్య తప్పనిసరి

తుగ్గలి, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి) : రైతులకు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి అని ఏవో పవన్ కుమార్ ఆదివారం అన్నారు. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ, పంట నష్ట పరిహారం అందాలంటే భూమి ఉన్న రైతులు 14 అంకెల విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

జాతర ప్రారంభం

మద్దికెర, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎడవలి గ్రామంలో తిమ్మప్ప స్వామి, దడేదూలప్పస్వామి, ఎడవలప్ప స్వామి జాతర ఆదివారం ప్రారంభమైంది. ఆదివారం మూలవిరాట్ తిమ్మప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. 17న సోమవారం ఉదయం 9 గటలకు గంగపూజ, సాయంత్రం 6 గంటలకు పల్లకీ మహోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే 18న మంగళవారం ఉదయం 9 గంటలకు రథం వద్ద హోమం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం 5 గంటలకు రథోత్సవం నరిర్వహిస్తామన్నారు. అదే రోజు రాత్రి పంచమాంకములు పౌరాణిక నాటక ప్రదర్శనలు ఉంటాయని తెలపారు. 19న గురువారం రాష్ట్రస్థాయి రాతిదూలం పోటీలు జరుగుతాయని నిర్వహకులు తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి


వెంకటమాధవ్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

మద్దికెర, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రైవేటు పాఠశాలల కార్యవర్గ సభ్యుడు యజ్ఞం వెంకట మాధవ్ కోరారు. ఆదివారం విద్యాసాయి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ బాల సునిత ఆధ్వర్యంలో ఆయను సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయులను ఆదుకోవాలన్నారు. కూటమి అధికారంలోకి రాగానే పెండింగ్‌బకాయిలను ఇస్తున్నారనీ తెలిపారు.

వైభవంగా శివయ్య జాతర

● వీధుల్లో ఊరేగింపు

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆదివారం శివయ్య జాతర వైభవంగా నిర్వహించారు. ప్రభాకర్ టాకీస్ వద్ద శంభు లింగేశ్వర స్వామి ఆలయం నుంచి గురు స్వామి శైలేంద్రనాథ్ ఆధ్వర్యంలో మాలధారులు శివలింగాన్ని ఆలయం నుంచి సంతపేట, శరఫ్ బజార్, చిన్నమార్కెట్, కొత్త బస్టాండ్, కోట్ల కూడలి, శ్రీనివాస్ భవన్ మీదుగా ఊరేగించారు.


ఊరేగింపులో నృత్యం చేస్తున్న మాలధారులు

మలుపు వద్ద ముప్పు

దేవనకొండ, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవనకొండ చెరువుకట్ట వద్ద రోడ్డు మలుపు ప్రమాదకరంగా ఉంది. రహదారి పక్కన ముళ్ల కంప పెరిగిపోవడంతో అటువైపు వచ్చే వాహనాలు కనిపించడం లేదు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశముంది. అధికారులు స్పందించి ముళ్లకంపను తొలగించి, రహదారిని బాగుచేయాలని వాహనదారులు కోరుతున్నారు.


చెరువుకట్ట రోడ్డు మలుపులో ప్రమాదకరంగా ఉన్న ముళ్లకంప

టీడీపీతోనే న్యాయం

మద్దికెర, ఫిబ్రవరి 16 (ఆంధ్ర జ్యోతి):తెలుగుదేశం పార్టీతోనే యువతకు న్యాయం చేకూరుతుందని తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఎన్.చంద్రమోహన్ అన్నారు. ఆదివారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ప్రకటించిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్ హరి, రాజశేఖర్‌గౌడ్ ఉన్నారు.


రైల్వే వంతెన వద్ద రహదారిపై భారీ గుంత

పొంచి ఉన్న ముప్పు

● తుగ్గలి ఆర్‌యూబీ వద్ద ప్రమాదకరంగా గుంత

తుగ్గలి, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి కింద గుంతలు పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటుగా రావాలంటే వాహనదారులు హడలిపోతున్నారు. ఈ మార్గంలో భారీ వాహనాలు వెళుతుంటాయి. ఇప్పటికే కొన్నిసార్లు వాహనాలు ఇరుక్కుని చోదకులు ఇబ్బంది పడ్డారు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

సెలవుల్లోనూ మధ్యాహ్న భోజనం

● పదో తరగతి విద్యార్థుల కోసం..

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): పరీక్షలకు సిద్ధపడుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సెలవు దినాల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వం వారికి భోజనాన్ని అందిస్తోంది. ఆదివారం, రెండో శనివారం సెలవు దినాల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని మున్సిపల్, నెహ్రూ మెమోరియల్, ఆర్ఆర్ లేబర్ కాలనీ ఉన్నత పాఠశాలల్లో మధ్యాన్నం భోజనాన్ని వడ్డించారు.


నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో భోజనం చేస్తున్న పదో తరగతి విద్యార్థులు

ఎమ్మిగనూరు

● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

ప్రతి రైతుకు ఐడీ నెంబర్ కేటాయింపు



వేముగోడులో రైతుల రిజిస్ట్రేషన్ చేస్తున్న విధానాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ

గోనెగండ్ల, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): ప్రతి రైతుకు ఐడీ నెంబరును ప్రభుత్వం కేటాయిస్తుందని ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ తెలిపారు. ఆదివారం వేముగోడులో రైతుల రిజిస్ట్రేషన్ చేస్తున్న విధానాన్ని ఏడీఏ పరిశీలించారు. ఏవో హేమలతతో కలిసి ఏడీ మాట్లాడారు. ఇప్పటి వరకు మండలంలో 5673 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, మరో 9000 మంది రైతులు ఉన్నారని తెలిపారు. ఈ పథకం ద్వార ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ రుణాలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు, పొందడానికి వీలుంటుందని తెలిపారు. రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

రేపు ఒంటెడుదిన్నెలో బండలాగుడు పోటీలు

గోనెగండ్ల, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల మండల పరిధిలోని ఒంటెడుదిన్నె గ్రామంలో మౌలాలి మిన్నల్ల దస్తగిరి స్వాముల ఉరుసు సందర్భంగా మంగళవారం రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆరుపళ్ల సైజ్ ఎద్దుల పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.30వేలు మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి అందజేస్తారు. అలాగే రెండు నుంచి ఆరు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రవేశ రుసుము రూ.600 చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఇతర వివరాలకు 9640565699, 9705679569 లను సంప్రదించాలని కోరారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు



వాహనదారుడిని బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షిస్తున్న సీఐ గంగాధర్

గోనెగండ్ల, ఫిబ్రవరి 16(ఆంధ్ర జ్యోతి): మద్యం తాగి వాహనాలు నడపరాదని, వాహనదారులు తప్పని సరిగా లైసెన్స్ పొంది ఉండాలని సీఐ గంగాధర్ అన్నారు. ఆదివారం సాయంత్రం గంజహళ్లి క్రాస్‌రోడ్డు, గాజులదిన్నె ప్రాజెక్ట క్రాస్‌రోడ్డు దగ్గర వాహన తనిఖీ చేపట్టారు. వాహన దారులు మద్యం తాగారా లేదా అని బ్రీతింగ్ అనలైజర్‌తో పరిశీలించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఏ ధ్రువపత్రాలు ఉన్నాయో పరిశీలించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కోసిగి రేణుకా ఎల్లమ్మ రథోత్సవం



రేణుకా ఎల్లమ్మ ఆలయం

కోసిగి, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కోసిగి శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి రథోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ పూజారులు మూర్తిగౌడు, గౌడీష్ గౌడు తెలిపారు. రథోత్సవానికి మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. బండలాగుడ పోటీలు, ఓపెన్ ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా రథోత్సవంలో భక్తులతో పాటు నాయకుల తాకిడి ఈసారి అధికంగా ఉండే అవకాశం ఉంది. అయితే సీఐ మంజునాథ్, ఎస్ఐ చంద్రమోహన్ రథోత్సవానికి గట్టి పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా తాగునీరు, మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు కోసిగి మేజర్ గ్రామ సర్పంచ్ కుమారి అయ్యమ్మ తెలిపారు. జాతర ఉత్సవాలు వారం రోజుల పాటు నిర్వహించనున్నారు.

● నేటి పూజలు

17న సోమవారం ఉదయం తెల్లవారుజాము నుంచే రేణుకా ఎల్లమ్మ దేవికి ఫలపుష్పాలు, వెండి, బంగారు కవచ అలంకరణలతో పాటు ఆలయ అర్చకులు ప్రత్యే పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం రథోత్సవాన్ని నిర్వహిస్తారు. అలాగే 18 నుంచి అమ్మవారికి పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు కుడుములు, గుగ్గలు, ఉప్పు, కల్లు వంటి నైవేద్యాలు సమర్పిస్తారు.


ఒక్క పాఠశాలను కూడా మూసివేయరాదు : డీటీఎఫ్



మాట్లాడుతున్న డీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు కరెకృష్ణ

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి16(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖలో సంస్కరణల పేరిట ఏ ఒక్క పాఠశాలను మూసివేయరాదని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరెకృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరాముడు, గట్టు తిమ్మప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం డీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాఠశాల విద్యలో సంస్కరణలలో భాగంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను రద్దు చేయరాదన్నారు. జీవో నెం-117ను సంపూర్ణంగా రద్దు చేసి మాతృభాష మాధ్యమాన్ని కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులుకు, పెన్షనర్లకు 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. క్లస్టర్ కాంప్లెక్స్‌ల పేరిట విద్యాశాఖ మండల అధికారుల పోస్టులను రద్దు చేయరాదన్నారు. సమావేశంలో నాయకులు రత్నం ఏసేపు, మోహన్, గోట్ల చంద్రశేఖర్, రవీంద్ర, నాగరాజు గౌడ్, రామన్న, ఈశ్వర్ రెడ్డి, రంగస్వామి పాల్గొన్నారు.

మిర్చి రైతుల్లో కన్నీటి సుడులు



మూగజీవాలకు మిరప పంట వదిలేసిన రైతులు

● దిగుబడి రాక మూగ జీవాలకు వదిలేసిన రైతులు
● అప్పులు మూటగట్టుకున్న మిర్చి రైతులు



తెగులు సోకిన మిరప పంట

మంత్రాలయం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఎన్నో ఆశలతో అన్నదాతలు సాగు చేసిన మిరప పంట రైతులకు షాక్ ఇచ్చింది. దీంతో పెట్టుబడులు చేతికిరాక అప్పులు మూట గట్టుకుని గగ్గోలు పెడుతున్నారు. రెండేళ్ల క్రితం లాభాలు చవిచూసిన రైతులు ఈ ఏడాది కుదేలయ్యారు. మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో దాదాపు ఐదు వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశారు. రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టి పంట దిగుబడి రాక మద్దతు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. దీంతో ఉగాది వరకు ఉండాల్సిన మిరప పంటను మూగ జీవాలకు వదిలేయడం, మధ్యలోనే దున్నేయడం చేస్తున్నారు. ఏ మిరప రైతును కదిలించినా అప్పులే అయ్యాయని వాపోతున్నారు. పంట మధ్యలో నల్లి సోకి ఆకుముడుతతో పంట పూర్తిగా దెబ్బతింది. ఎన్ని మందులు పిచికారినా ఫలితం లేకపోవడంతో ఉన్న పంటను కోసి కల్లాల్లో గ్రేడింగ్ చేసి మంచి మిర్చి, రంగు మారిన మిర్చి, తెల్లగా మార్చిన మిర్చిని మూడు రకాలుగా చేసి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సొంత భూములున్న రైతుల పరిస్థితి అంతంత మాత్రమే. కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా మారింది. గత రెండేళ్లలో మిర్చి పంట క్వింటానికి 35వేల నుంచి 45వేల వరకు ధర పలుకుతుండటంతో ఎక్కువగా మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల రైతులు మిరపను సాగు చేశారు. అయితే పంట దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిర్చి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



● ఆరెకరాలకు రూ.5లక్షలు ఖర్చు చేశా



ఆరెకరాల్లో మిర్చి పంటను సాగు చేసి దాదాపు రూ.5లక్షలు పెట్టుబడి పెట్టాను. ఇప్పటికే కూలీలకు మరో రూ.లక్ష ఖర్చు అయింది. పంట దిగుబడి మాత్రం ఎకరాకు 5 క్వింటాళ్ల మాత్రమే వచ్చింది. క్వింటం ధర రూ.15వేల నుంచి రూ.25వేల వరకు ఉంది. దీంతో పెట్టిన పెట్టుబడులు కాక అప్పులే మిగిలాయి.

- చావిడి వెంకటేశ్, రైతు మాలపల్లి



● కౌలు ఎలా చెల్లించాలో తెలియడం లేదు

ఈ ఏడాది మిరపను నమ్ముకుని ఐదెకరాలకు దాదాపు రూ.6లక్షలు ఖర్చు చేశా. ఎకరాకు 5 క్వింటాళ్ల లోపలే దిగుబడి వచ్చింది. క్వింటానికి ధర రూ.12వేలు మాత్రమే ఉండటంతో వీటన్నింటిని అమ్మినా రూ.3లక్షలే వస్తుంది. ఒక్కో ఎకరాకు రూ.20వేలుతో కౌలుకు తీసుకున్నా. పెట్టుబడికి పెట్టిన అప్పులు కౌలు ఎలా చెల్లించాలో తెలియడం లేదు. మిర్చిని నమ్ముకుని నష్టపోయా. ప్రభుత్వమే ఆదుకోవాలి.

- కురువ బొజ్జప్ప, రైతు, మాలపల్లి గ్రామం



ఈ ఏడాది మిరప రైతులకు నష్టమే



మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో రైతులు దాదాపు ఐదు వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశారు. గత వర్షాల కారణంగా నల్లి, ఆకుముడుత పడటంతో మిర్చి పంట కోలుకోలేకపోయింది. ఉన్న పంటను కాపాడడానికి రైతులకు సలహాలు, సూచనలు చేస్తున్నాం. కోసుకున్న పంటకు కర్నాటకలోని బ్యాడిగి, గుంటూరు, చిన్నూరులో ధర అతితక్కువగా ఉండటంతో మిరప రైతులు నష్టపోవాల్సి పరిస్థితి ఏర్పడింది.

- మహ్మద్ ఖాద్రి, ఏడీఏ, ఎమ్మిగనూరు

పిల్లల భవిష్యత్తు కోసం పోరాడుదాం

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆగమేఘాలపై ఎస్సీ వర్గీకరణ చేయాలని చూస్తున్నాయి
● మాల మహానాడు రాష్ట్ర నాయకులు పీఎస్ఎన్ మూర్తి, అశోక్
● ఎమ్మిగనూరులో మాలల మహా సింహగర్జన



ర్యాలీగా వస్తున్న మాలమహానాడు నాయకులు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మన కోసం కాకపోయిన పిల్లల భవిష్యత్తు కోసం పోరాడుదామని మాల మహానాడు రాష్ట్ర నాయకులు పీఎస్ఎన్ మూర్తి, అశోక్ అన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆదివారం మాలల మహాసింహగర్జన సభను నాయకులు మధుబాబు అధ్యక్షతన తహసీల్దారు కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి తీర్పును రీ ఫైల్ చేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆగమేఘాలపై ఎస్సీ వర్గీకరణ చేయాలని ఉద్దేశంతో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడానికి చూస్తున్నాయన్నారు. అంబేద్కర్ త్యాగం ద్వారా వచ్చిన రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలను మనం కాపాడుకోలేకపోతే మనకన్నా దౌర్భాగ్యులు ఈ ప్రపంచంలో ఎవరు ఉండరన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ జరిగితే అన్ని దళితకులాలకు నష్టమేనన్నారు. రాజకీయాలకు అతీతంగా మాలలంతా సమైక్యంగా కదం తొక్కి వర్గీకరణ వద్దు -ఐక్యత ముద్దు అని గర్జిద్దామన్నారు. రాష్ట్రంలో కోటి మంది మాలలు ఉన్నారని ఏ పార్టీ మనకు అండగా లేదన్నారు. మనకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దిక్కు అన్నారు. కోల్పోతున్న హక్కులను పోరాటం ద్వారానే కాపాడుకోగలమన్నారు. సమావేశంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ బాబు, మంగరాజు, నాయకులు సాయిరాం, గడ్డం ఉసేని, సత్య, గడ్డం నాగేంద్ర, కేశవ్, జేట్టప్ప, రాజోలప్ప, సురేష్, కృష్ణ మోహన్, యల్లప్ప పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

● బీజేపీ మండల అధ్యక్షుడు రాముడు



మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు పెండేకల్లు రాముడు

కోసిగి, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో బీజేపీ బలపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెండేకల్ రాముడు తెలిపారు. ఆదివారం కోసిగిలోని పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ ఎనిమిదేళ్ల నుంచి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీని గ్రామాల్లో బలోపేతం చేస్తున్నామన్నారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి తనకు తెలియకుండా కొత్తగా మరో వ్యక్తిని మండల అధ్యక్షుడుగా నియమించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా కొత్తవారికి పదవులు ఇవ్వడం మంచి పద్ధతి కాదని, ఇదే విషయాన్ని జిల్లా, రాష్ట్ర అధ్యక్షులుకు మంత్రాలయం నాయకులపైన పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమావేశంలో బీజేపీ నాయకలు కురువ మారెన్న, మజ్జిగ ఈరమ్మ, హుశేనీ, తమ్మారెడ్డి, గోపాల్, బసప్ప, కృష్ణ, ఈరన్న, తక్కయ్య, వీరారెడ్డి, నర్సప్ప పాల్గొన్నారు.

పూర్వ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం

ఎమ్మిగనూరు టౌన్,ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో పూర్వ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం యుజీ లక్ష్మణ్ణ, ఎం. శివకుమార్, ఎస్ రహంతుల్లా అధ్యక్షతన కన్నుల పండుగగా జరిగింది. 1948 - 2024 మధ్య ప్రభుత్వ కళాశాలలో చదివి క్రీడాకారులుగా రాణించిన వారందరూ ఆదివారం ఒక చోట చేరి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి వై రుద్రగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మిగనూరు యువకులు క్రీడల్లో రాణించి మంచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. రిజ్వాన్, నరసింహులు, మాబుసాబ్, ఇర్ఫాన్, షేక్షావలి, భరత్, ఈరన్నలను వై రుద్రగౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బషీర్, రాజారాం మోహన్, రంగన్న, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి ప్రపత్తులతో అభిషేకం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెంకటసాయి దేవాలయంలోని శివాశ్రమంలో గురుస్వామి భవాని శంకర్ ఆధ్వర్యంలో వైభవంగా శివాభిషేకాన్ని నిర్వహించారు. లింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు శివస్వాములు నిర్వహించి, పంచామృతాలతో అభిషేకం చేశారు. పరమశివున్ని విభూతి, గంధం, పూష్పాలతో అలంకరించారు.



తహసీల్దార్ కార్యాలయం ముందు పార్కింగ్ చేసిన కార్లు



ప్రధాన రహదారిపైనే వాహనాల పార్కింగ్

మంత్రాలయంలో పార్కింగ్ సమస్య

● ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన రహదారుల్లో యథేచ్ఛగా వాహనాల పార్కింగ్
● చోద్యం చూస్తున్న అధికారులు

మంత్రాలయం, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం సొంత వాహనాల్లో వచ్చిన భక్తులు పార్కింగ్ కోసం అష్టకష్టాలు పడుతున్నారు. గదులు తీసుకున్న లాడ్జీల వద్దే వాహనాలు పార్కింగ్ చేయాల్సి ఉండగా.. అక్కడ స్థలం లేక ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రధాన రహదారులు, పాఠశాల ఆవరణాలలో కార్లను పార్కింగ్ చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు లాడ్జీల యజమానులు అద్దెల రూపాల్లో నిలువుదోపిడీ చేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.400లకు వచ్చే రూము రద్దీ సమయాల్లో రూ.8వేల నుంచి ఆపైనే ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. మంత్రాలయంలో 120 ప్రైవేటు లాడ్జీలు ఉన్నా.. చాలా లాడ్జీల్లో పార్కింగ్‌కు స్థలమే లేదు. దీంతో జడ్పీ పాఠశాల, సంత మార్కెట్, తహసీల్దార్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండు ప్రాంగణం, నాగలదిన్నె, ఎమ్మిగనూరు, మాధవరం, రోడ్డులో ఇరువైపులా పార్కింగ్ చేస్తూ ఇతర వాహనాలకు అడ్డంకీగా మారుతున్నారు. రాఘవేంద్ర సర్కిల్ నుంచి గ్రామ పంచాయతీ వరకు హోటళ్లు, లాడ్జీలకు ఇరువైపులా ప్రధాన రహదారుల వెంట ఆపడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని భక్తులు, గ్రామస్థులు కోరుతున్నారు.

మంత్రాలయంలో భక్తుల కోలాహలం



మంత్రాలయం మఠం ప్రాంగణంలో భక్తుల రద్దీ

మంత్రాలయం, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో మంత్రాలయం కోలాహలంగా మారింది. ఆదివారం సెలవు దినం,మాఘమాసం చవితి కావటంతో దక్షణాది రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఉదయం మఠం ప్రాంగాణం కిక్కిరిసింది. అద్దె రూములు దొరకక మధ్వమార్గ్ కారిడార్ ముందే భక్తులు బస చేశారు. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్,తుంగభద్ర నదితీరం, మంత్రాలయం పురవీధులన్నీ భక్తులతో కోలాహలంగా మారాయి. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్యూలైన్స్లు, పరిమళప్రసాదం వద్ద భక్తుల సందడిగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శ్రీమఠం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

రమణీయం... ప్రహ్లాదరాయల పాదపూజ

రాఘవేంద్రస్వామి పుణ్యక్షేత్రంలో ప్రహ్లాదరాయల పాదపూజ రమణీయంగా నిర్వహించారు. ఆదివారం మాఘచవితి శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ప్రవచన మంటపంలో మఠం దివాన్ కృష్ణాగుండాచార్, వరధేంద్ర ఆచార్ ప్రహ్లాదరాయలకు పాదపూజ చేశారు. వేలాదిమంది సేవాకర్తలకు సంకల్పం చేశారు. అనంతరం స్వామివారిని పల్లకిలో అధిష్టించి రమణీయంగా ఊరేగించారు. అనంతరం భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్రస్వామికి విశేషపూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వ్యాసరాజాచార్, అచ్యుత్‌రావు, ప్రకాష్ ఆచార్, అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీమఠం అన్నదానానికి రూ. లక్ష విరాళం

మంత్రాలయం శ్రీమఠానికి హైదరాబాద్‌కు చెందిన సురేష్, సుష్మ అనే భక్తులు రూ.లక్ష విరాళం ఇచ్చినట్లు ఏఏఓ మాదవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జ్యోషి, సురేష్ కొణాపూర్ తెలిపారు. ఆదివారం కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని అన్నదానానికి రూ.లక్ష చెక్‌ను విరాళం ఇచ్చినట్లు తెలిపారు. విరాళం ఇచ్చిన దాత కుటుంబానికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు శ్రీరాఘవేంద్ర స్వామి మెమోంటో, శేషవస్త్రం, ఫల,పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో శ్రీపాధాచార్, గిరిధర్, సుజ్ఞానేంద్ర ఆచార్ పాల్గొన్నారు.



ప్రవచన మంటపంలో ప్రహ్లాదరాయలకు పాదపూజ చేస్తున్న దివాన్ కృష్ణా గండాచార్



పాదపూజలో పాల్గొన్న భక్తులు